సాక్షి
వైఎస్ఆర్ జిల్లా
ఆదివారం । 9 । జూలై । 2023



● ఘన నివాళి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయలో వైఎస్సార్ విగ్రహానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

YSR జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 86888 30051 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కడప	రూ. 775/-	మైదుకూరు	రూ. 920/-
కమలాపురం	రూ. 615/-	పులివెందుల	రూ. 760/-
ప్రొద్దుటూరు	రూ. 690/-	జమ్మలమడుగు	రూ. 625/-
బద్వేల్	రూ.1,105/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, కలెక్టర్ విజయరామరాజు తదితరులు, సమావేశానికి హాజరైన నాయకులు

సంక్షేమ సైనికులకు ధన్యవాదాలు

- అవినీతి, పక్షపాతం, అవినీతికి తావు లేకుండా అర్హులందరికీ లబ్ధి
- పులివెందుల నియోజకవర్గ అభివృద్ధిపై సింహాద్రిపురం మండల నాయకులతో సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, కడప: పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం.. అలుపెరగకుండా శ్రమిస్తున్న సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు,ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకారం అందిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం వైఎస్ఆర్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు ముగించుకుని ఇడుపులపాయ నెమళ్లపార్కు వద్దకు చేరుకున్నారు. అక్కడి ప్రేయర్ హాలులో సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి.. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 'నాన్న చనిపోయాక.. మీరంతా అందించిన ప్రోత్సాహం, సహకారం, మనోధైర్యంతో ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి మీ అందరి మేలు కోసం పాటు పడుతున్నాను...'అంటూ.. పులివెందుల సొంత నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండల ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సవినయంగా తెలియజేశారు. ఈ సందర్భంగా.. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై.. ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వి.విజయ్‌రామరాజు క్లుప్తంగా వివరించగా... సింహాద్రిపురం మండలం పరిధిలో పాడా, ఇతర శాఖల ద్వారా జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి వివరించారు.పలువురు నాయకులు మండలంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి అంశాలపై సీఎంకు విన్నవించారు.

రైతు దినోత్సవం నాడే..

మండలానికి సంబంధించి రూ.17 కోట్ల క్రాప్ ఇన్సూరెన్స్ కూడా మండల రైతులకు అందిందని.. నష్టపోయిన ప్రతి చీనీ రైతుకు ఈసారి నష్టపరిహారం అందిందని మండల రైతులు ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాలు, అలాగే 70% సబ్సిడీతో మైక్రో న్యూట్రియంట్స్ అందివ్వాలని కోరారు. ఉద్యాన శాఖకు సంబంధించి సింహాద్రిపురం మండలం ముద్దనూరు డివిజన్ పరిధి నుంచి పులివెందుల డివిజన్‌లో విలీనం చేయాలని కోరారు. పైడిపాలెం ఆర్ అండ ఆర్ ప్యాకేజీ క్రింద రూ.32 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. దీనికి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ..పెండింగ్ లో ఉన్న 61 మందికి సంబంధించి సోషల్ ఆడిట్ చేపట్టి పరిహారం త్వరగానే అందేలా చర్యలు చేపడతామన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సింహాద్రిపురం మండలం కొనసీమ లాగా పచ్చదనంతో కలకళలాడుతోందన్నారు. ఎన్నో ప్రాంతాలు నీరులేక అల్లాడుతుంటే.. మీ పుణ్యమా అని పైడిపాలెం రిజర్వాయర్ లో పూర్తి స్థాయి నీటిమట్టం ఉంచడంతో సాగునీటి పరంగా రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. అయితే అధిక నీటి నిల్వ కారణంగా చిన్నపాటి లీకేజీలు ఏర్పడ్డాయని, మరమ్మతులు చేపట్టాలని నంద్యాలంపల్లె రైతు తెలియజేశాడు. స్పందించిన ముఖ్యమంత్రి ''రిజర్వాయర్ల పరిసర ప్రాంత గ్రామాల్లో గ్రామస్తులకు, రైతులకు ఎదురయ్యే సమస్యలను పూర్తి వివరాలతో స్వీకరించి అందుకు అధికారులు చేపట్టే పరిష్కార మార్గాలు బాధితులకు సంతృప్త స్థాయిలో ఉన్నాయో లేదో వారితో నిర్ధారించుకొని ముందుకు సాగాలన్నారు. వారికి పరిహారం కూడా అందించే ప్రక్రియ రానున్న నాలుగు నెలల్లో పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నాయకులందర్నీ సీఎం పేరు పేరున పలుకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్‌బీఅంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, సింహాద్రిపురం జెడ్పీటీసీ ఝాన్సీరాణి, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ విరామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాల అందజేత

కడప కోటిరెడ్డిసర్కిల్: ఏపీఎస్ ఆర్టీసీలో పని చేస్తూ మృతి చెందిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. గతంలో కొందరికి అందజేయగా, అప్పుడు రాని ముగ్గురికి శనివారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి నియామక పత్రాలు అందించారు ఆర్టీసీలో పనిచేస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.











క్లుప్తంగా

శిల్పారామాన్ని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ



శిల్పారామాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర పర్యాటక స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ రజిత్ భార్గవ

కడప కల్చరల్ : కడప శిల్పారామాన్ని రాష్ట్ర పర్యాటక స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ రజిత్ భార్గవ శనివారం పరిశీలించారు. ఆయనకు శిల్పారామాల రాష్ట్ర సీఈఓ డి.శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాష్ట్ర పాలనాధికారి మునిరాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భం ఆయన కల్యాణమండపం వద్ద మొక్క నాటారు. అనంతరం కల్యాణ మండపాన్ని తిలకించి వివరాలు తెలుసుకున్నారు. శిల్పారామం విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోటింగ్ విభాగాన్ని సందర్శించి బోట్ల సంఖ్య, ఆదాయం గురించి వివరాలు అడిగారు. తర్వాత 12డి మినీ థియేటర్‌ను పరిశీలించి అందులో ప్రదర్శిస్తున్న సినిమాల గురించి, ఆ పక్కనే గల యాంపీ థియేటర్, అందులోని సీటింగ్ వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కడప శిల్పారామం పాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపికలు



క్రీడాకారులతో బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని పి.వి.ఆర్ స్పోర్ట్స్ ఏరినా ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపికలకు క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథిగా జిల్లా బ్యాడ్మింటన్ సంఘం చైర్మన్ ఎస్.జిలానీబాషా, కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి వచ్చి ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్-19, సీనియర్ విభాగం ఎంపికలు నిర్వహించి జిల్లా జట్టును ఎంపిక చేస్తామన్నారు. జిల్లా జట్టుకు ఎంపికయ్యే క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. సీనియర్ విభాగంలో ఎంపికయ్యే క్రీడాకారులు ఆగస్టు 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో పి.వి.ఆర్ ఇండోర్ స్టేడియం డైరెక్టర్ విశ్వనాథరెడ్డి, టోర్నమెంట్ రెఫరీ నాగరాజు, అంపైర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

● ఆహ్వానం



జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఇడుపులపాయ వచ్చారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్‌లో ఆయనకు స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు





మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జకియాఖానం, డీఐజీ సెంథిల్‌కుమార్



కలెక్టర్ వి.విజయరామరాజు



ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



జేసీ గణేష్‌కుమార్

గొప్ప దార్శనికుడు



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ట్రిపుల్ ఐటీ అధికారులు, విద్యార్థులు

వేంపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గొప్ప దార్శనికుడు అని సియంట్ ఫౌండర్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్జీయూకేటీలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 'బిల్డింగ్ బ్రిడ్జెస్ బ్రేకింగ్ లిమిట్స్: ఎంబ్రాస్ ద ఇంజనీర్ ఇన్ యు' అనే అంశంపై వైఎస్సార్ మెమోరియల్ లెక్చర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యనందించి భావి తరానికి మెరుగైన ఇంజినీర్‌ను అందించే ఉద్దేశంతో ఆర్జీయూకేటీని స్థాపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల చాన్సలర్ కె.సి.రెడ్డి, వైస్ చాన్సలర్ విజయ్‌కుమార్, ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ కె.సంధ్యారాణి, న్యాక్ అడ్వయిజరీ కమిటీ మెంబర్స్ వి.ఎస్.రావు, మోహన్‌రావు, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

దువ్వూరు : దువ్వూరులోని పాత దువ్వూరు ఆంజనేయస్వామి గుడి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దస్తగిరి(57) చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెంకుపల్లె గ్రామానికి చెందిన దస్తగిరి వెళ్తున్న బైక్, మరో బైక్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నా పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం మృతి చెందాడు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైఎస్ కలల ఫలితమే రిమ్స్



రిమ్స్‌లో ప్రభుత్వ దంతవైద్య కళాశాల ఆవరణలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ బాబ్జి

కడప అర్బన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కలల ఫలితమే కడప రిమ్స్ అని డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి అన్నారు. శనివారం కడప పర్యటనకు వచ్చిన ఆయన మొదట రిమ్స్‌లో పర్యటించారు. ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)కు విచ్చేసిన ఆయనకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ, సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసనాయక్, మానసిక వైద్య విభాగం సీనియర్ వైద్యుడు డాక్టర్ వెంకటరాముడు, రిమ్స్ శానిటేషన్ అండ్ సెక్యూరిటీ విభాగాల కాంట్రాక్టర్ జె.బాలనారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాబ్జి విద్యార్థులు, అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో కలసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నా లక్ష్యంతో రిమ్స్ నిర్మించారన్నారు. అనంతరం ప్రభుత్వ దంతవైద్య కళాశాల వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి బాబ్జి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి అక్కడున్న వారికి పంచిపెట్టారు. ప్రభుత్వ దంతవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న, సీనియర్ వైద్యుడు డాక్టర్ బాలసుబ్రమణ్యం దంతవైద్య కళాశాలలోని సమస్యలను బాబ్జి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బాబ్జి నిర్మాణం పూర్తి చేసుకున్న మానసిక వైద్యశాలను, నిర్మాణ దశలో వున్న కేన్సర్ హాస్పిటల్‌ను సందర్శించారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర



కేక్ కట్ చేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల : ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేశారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని పులివెందులలోని కడప రోడ్డులో గల వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆయన మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకులు, అభిమానులకు పంపిణీ చేశారు. తరువాత అదే కూడలిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి రోజున రైతు దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వైఎస్సార్ జయంతి, రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు రూ.1120 కోట్ల పంటల బీమా అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడి రమణ, కోళ్ల భాస్కర్, రసూల్, చంద్రమౌళి, బ్యాటరీ ప్రసాద్, గూడూరు ప్రసాద్, వెంకటసుబ్బయ్య, వీరారెడ్డి, డేనియల్‌లతోపాటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఎంతో కృషి



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ విజయమ్మ, షర్మిల

వేంపల్లె : తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో కృషి చేశారని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌కు వైఎస్సార్ సతీమణి వైఎస్ విజయమ్మ, కుమార్తె షర్మిల, మనుమడు రాజారెడ్డి, మనుమరాలు అంజలి, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ చేరుకుని వైఎస్సార్ సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిల విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్, ఐదేళ్లలో పేదలందరికీ 46 లక్షల ఇళ్ల నిర్మాణం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక్క వైఎస్సార్‌తోనే సాధ్యమైందని తెలిపారు. వైఎస్సార్‌ను ప్రేమించే, అభిమానించే ప్రతి ఒక్కరికీ వైఎస్ కుటుంబం తరపున పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సోదరుడు వైఎస్ సుధీకర్‌రెడ్డి, వైఎస్సార్‌టీపీ నాయకులు, కార్యకర్తలు, వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, పెద్దసంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

● సుందరం.. సుమనోహరం




పులివెందులలోని గరండాల రివర్ ఫ్రంట్, వైఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు సుందరం, సుమనోహరంగా కనిపిస్తున్నాయి. శనివారం రాత్రి విద్యుత్ కాంతులతో ధగధగలాడాయి. వీటిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించనున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ మరియు డైరెక్ట్ 10th Class APOSS ద్వారా కేవలం 7 నెలలో అయిపోవును. ఆచార్య నాగార్జున, ఆంధ్ర యూనివర్సిటీ ద్వారా, B.A, B.Com, B.Sc, MA, M.Com, MSC కోర్సులు కలవు. వివరాలకు సంప్రదించండి. 9963095103. [C-1216570]

■ 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ ఒకే సం॥లో డిస్‌కంటిన్యూ విద్యార్థులకు 10th, ఇంటర్, డిగ్రీ,PG, Diploma, B.Tech, BCA, MCA, MBA పాసయ్యే చాన్స్ కలదు. కడప. 75694 70023 [G-7180]

DMLT COURSE

■ ఆన్‌లైన్ స్టార్ట్. (లాస్ట్ డేట్ - 24th జూలై) DMLT (బ్లడ్ టెస్ట్ కోర్స్) నందు ఫ్రీ ఎడ్యుకేషన్, ఫ్రీ హాస్టల్. Q : ఇంటర్ ఎనీ గ్రూప్, సంప్ర : జి. మురళీ, 9030661651, ATP. [A-958]

PARAMEDICAL

■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1487]

REAL ESTATE

HOUSE FOR SALE

■ INDIPENDENT HOUSE FOR SALE G+2, 568 sq. Ft D.No. 5/48, Brahmin street, besides Ganesh temple, Kadapa. 60 Lakhs. Contact no. Krishna murthy 8977419614, 9381913152. [C-785891]

■ ప్రొద్దుటూరు నెహ్రూరోడ్డులో 9 సెంట్ల విస్తీర్ణంలో నిర్మించిన 4 పోర్షన్లు గల ఇల్లు అమ్మబడును. ఆసక్తిగలవారు సంప్ర: 8639006084, 9440594183. [C-1216587]

అమ్మకమునకు కలదు

■ తిరుపతి జిల్లా ఓజిలి మండలం, ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 94401 83778. [C-1216577]

SERVICE

CHANGE OF NAME

■ I MAHBOOB BASHA SYED holder of Indian Passport No: Z3826892 having permanent address 9/515-6, Agadi St, Kadapa Dist, A.P. India, residing in Kuwait at present, hereby declare that henceforth my name will be read as: MAHABOOB BASHA (given name) and SYED (surname). (#3820) 04-07-2023. [C-1216559]

LOST OF PASSPORT

■ I, KUMBAGIRI SUBBARAYUDU (AADHAR No: 9066 37182662) S/o: KUMBAGIRI VENKATAIAH R/o, D.No. 4/192, ARUNDATHIWADA, ONTIMITTA (V)(M), YSR(DT), A.P., I LOST MY PASSPORT BEARING PASS PORT No : M3200184 ISSUED BY THE HYDERABD PASSPORT OFFICE , MY PASSPORT WAS LOST IF ANY ONE FOUND PLEASE INFORM AT THE ABOVE ADDRESS. [C-1845]

పాస్‌పోర్టు పోయినది

■ పాస్‌పోర్టు నెంబరు: J8361845, Dt: 07-10-2011, రీజనల్ పాస్‌పోర్టు ఆఫీస్, హైదరాబాద్ వారిచే జారీ చేయబడిన VARLA VIMALAMMA W/o. VARLA NAGAIAH, R/o, BEEDAVANDLA PALLI, RACHAPALLI, SARASWATHI PALLI, RAMAPURAM (Mandal), YSR KADAPA (District)., (Now ANNAMAYYA (District)), A.P. అను చిరునామా కలిగిన పాస్‌పోర్టును తీసుకొని రామాపురం బస్టాప్ నుండి రాచపల్లెకు ఆటోలో ప్రయాణించినపుడు ఎక్కడో జారిపోయినది. కావున దొరికిన వారు పై చిరునామాకు తెలియజేసి తగిన పారితోషికము పొందగలరని విన్నపము. [C-1216678]

పేరు మార్చుకోబడినది

■ POGULA VENKATA SIVA REDDY అను నా పేరును POGULA SIVA REDDY గా మార్చుకోబడినది. నా చిరునామా: POGULA SIVA REDDY S/o. POGULA GANGI REDDY, R/o. POGULA VANDLAPALLI, KUPPAM, CHAKRAYAPETA (Mandal), YSR District, A.P. [C-1216677]

ASTROLOGY

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు ❖ ఆన్‌లైన్‌లో నేర్పబడును. తేది.29-07-23 క్లాసులు Ct : J. శ్రీనివాస్, 99666 66659, www.icasindia.org [V- 7458]

శ్రీ మహాలక్ష్మీ మ్యారేజ్ లింక్స్

■ 7/562-A-4, IInd Floor, NGO కాలని, కడప 1st, 2nd, Widow, Late Marriage, Widowes, All Castes, దేశ/ విదేశీ సంబంధాల కొరకు సంప్రదించగలరు: 7899499023. [C-1216566]

BUSINESS OFFER

■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. ఫోన్ : 9092692403 [HA-134]

HEALTH CARE

వెయిట్ లాస్

■ అధిక బరువు అన్ని రోగాలకు మూల కారణం ప్రతి రోజు మూడు పూటల భోజనం చేస్తూ ఎటువంటి వాకింగ్, వ్యాయామం అవసరం లేకుండానే ఆయుర్వేద మందులు మొదలుపెట్టిన రెండవ రోజు నుండే అతి సులువుగా, స్పీడుగా బరువు, పొట్టను తగ్గించి జీవితంలో మళ్ళీ మళ్ళీ బరువు, పొట్ట పెరగకుండా శాశ్వత పరిష్కారం చూపబడును. ఒక నెలకు కేవలం (2,300) మాత్రమే. కొరియర్ సౌకర్యం కలదు. సెల్: 9989259740, 9951013225. [C-1216679]

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-1593]

NEURO

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060. [T-1447]

WANTED

■ క్రాంతి ఫిల్లింగ్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ నందు పెట్రోల్ పట్టుటకు పంప్ బాయ్స్/గర్ల్స్ కావలెను. జీతం: 11 వేలు, న్యూ RTC బస్టాండ్, కడప. 9705826592. [C-1216586]

■ అర్జంటుగా కావలెను: మా S.R సంస్థ నందు పనిచేయుటకు 10th, Inter చదివి 25 సం॥లోపు యువతి, యువకులు 24 మంది కావలెను. సంపాదన నెలకు 12000/- నుండి 25000/- + రూం ఫ్రీ. కడప. సెల్: 7989389001. [C-1191662]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి అన్ని ప్రాంతాల నుండి Sr. Marketing Managers (Male/Female) Free lancer, No age limit, Cont:9866784298. [C-785830]

■ తిరుపతి, తిరుమల & C.రామాపురంలో పరిసరాలలో పనిచేయుటకు కేటరింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ & క్లీనింగ్ స్టాఫ్ M/F కావలెను. ✆ 9100518607. [T-4428]

■ జెంట్స్ టైలర్ కావలెను. ఇంటర్వ్యూ: 10-07-2023. సోమవారం. సంప్రదించండి: డ్రెస్ సర్కిల్ షాపింగ్ మాల్, కోటిరెడ్డి సర్కిల్, కడప [L-798742]

■ ఉద్యోగాలు: YMC నూతనంగా ప్రారంభిస్తున్న బ్రాంచ్‌లలో జాబ్ చేయుటకు యువతీ యువకులకు అవకాశం కలదు. Q: 10th, ఇంటర్, డిగ్రీ (P/F). Age: 18 to 30. నో ఫీజు. సెల్: 9177342337. [WA-6993]

■ డెలివరీ బాయ్స్ కావలెను. కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, పోరుమామిళ్ల, కోడూరు స్మార్ట్‌ఫోన్ + బైక్ + జీతం: 13,600-30,000+ పెట్రోల్+ఫోన్ బిల్.8919156040, 7337265694 [HA-384]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788703]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-11279]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ Ph:9640648899 [H-189305]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705944423
9705907418
9010223797
9010072409

న్యూటెక్ బయోసైన్సెస్ ద్వారా పోషక పదార్థాల తయారీ



ప్రతాప్ వి.రెడ్డి, ఎండీ, న్యూటెక్ బయోసైన్సెస్

పులివెందుల రూరల్ : న్యూటెక్ బయోసైన్సెస్ ద్వారా పాడి పశువులకు పోషక పదార్థాలు, మినరల్స్, సప్లిమెంటరీ పోషక లవణాలు తయారు చేసి ఇతర దేశాలకు, రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో పులివెందులలో న్యూటెక్ బయోసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేసినట్లు న్యూటెక్ బయోసైన్సెస్ ఎండీ ప్రతాప్ వి.రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏపీ కార్ల్ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీ కార్ల్‌లో 10 ఎకరాలలో సుమారు రూ.25 కోట్ల వ్యయంతో న్యూటెక్ బయోసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 50 మందికి, పరోక్షంగా వంద మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పోషక లవణాలు, పోషక పదార్థాలు, మినరల్స్ మిక్స్ చేసి దాణా తయారు చేసి దేశం మొత్తం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇండియాలో నాలుగు కంపెనీలు ఉన్నాయని, పులివెందులలో 5వ కంపెనీగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన రెండు, మూడు వారాలకే మినరల్స్, సప్లిమెంటరీ పోషక పదార్థాలు, పోషక లవణాలు, ప్రొడక్ట్స్ తయారు చేస్తామన్నారు.

అన్నదాతలకు అండగా ప్రభుత్వం



పంటల బీమా చెక్కును విడుదల చేస్తున్న వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు

జిల్లాలో 204.79 కోట్ల ఉచిత పంటల బీమా రైతు ఖాతాలకు జమ

కడప అగ్రికల్చర్: రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందని ఆర్‌జేడీ కార్యాలయ ఏడీఏ మాధవి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం వైఎస్సార్ ఉచిత పంటల బీమాను రైతు ఖాతాలకు జమచేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన చెక్కును కడప ఆర్‌జేడీ కార్యాలయ సమావేశ మందిరంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2022 ఖరీఫ్‌లో వాతావరణ, దిగుబడి తగ్గి పంటలు దెబ్బతిని రైతులకు నష్టం వచ్చిందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమాను విడుదల చేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని 78,659 మంది రైతులకు రూ. 204.79 కోట్లు డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా, వాతావరణ ఆధారిత బీమాలను విడుదల చేసిందన్నారు. దిగుబడి ఆధారంగా కంది, ఉల్లి, పత్తి, వరి పంటలకు సంబంధించి 139.17 కోట్లు, వాతావరణ ఆధారం కింద దెబ్బతిన్న వేరుశనగ పంటలకు 65.62 కోట్ల రుపాయలు మంజూరైందన్నారు. ఈ మొత్తాన్ని రైతు ఖతాలకు జమ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కడప, కమలాపురం, బద్వేల్ ఏడీఏలు సుబ్బారావు, నరసింహారెడ్డి, నాగరాజులతోపాటు ఆర్‌జేడీ కార్యాలయ ఏవోలు సుమంత్, లక్ష్మిణ్,జోష్న, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

'అనంత' జట్టుకు భారీ ఆధిక్యం



క్రికెట్ పోటీల్లో మ్యాచ్ ఆడుతున్న చిత్తూరు, కర్నూలు జట్లు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహిస్తున్న ఏసీఏ-అంతర్ జిల్లాల అండర్-19 మల్టీడేస్ క్రికెట్ టోర్నమెంట్‌లో అనంతపురం జట్టు భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది. కేఓఆర్ఎం మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో రెండో రోజు శనివారం 79 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన కడప జట్టు 158 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులోని నాగకుళ్లాయప్ప 39 పరుగులు చేశాడు. అనంత బౌలర్లు లోహిత్‌సాయికిశోర్ 4, లీలాసాయి 3 వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 65 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 320 పరుగులు చేసింది. జట్టులోని అర్జున్ టెండూల్కర్ రాణించి వరుసగా రెండో సెంచరీ సాధించాడు. 71 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్‌లతో 101 పరుగులు చేశాడు. జయంత్ 96, ప్రశాంత్ 85 పరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా అనంత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 397 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. రెండో రోజు ఆట ముగిసే సమయానికి అనంతపురం జట్టు 569 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

చిత్తూరు జట్టుకు స్వల్ప ఆధిక్యం

వైఎస్ఆర్ఆర్-ఏసీఏ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో చిత్తూరు జట్టు 93 ఓవర్లలో 313 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్ ముగించింది. జట్టులోని లోహిత్ లక్ష్మినారాయణ 118 పరుగులు చేశాడు. ఈయనకు జతగా రెడ్డిరుషీల్ 45 పరుగులు చేశాడు. కర్నూలు బౌలర్ దినేష్ 4 వికెట్లు తీశాడు. కాగా కర్నూలు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 284 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి చిత్తూరు జట్టు 29 పరుగుల తేడాతో విజయం సాధించింది.

వైఎస్సార్‌సీపీ నేతపై దాడి



నిత్యానందరెడ్డిని 108 వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

కమలాపురం : జంగంపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పుత్తా నిత్యానందరెడ్డిపై నవీన్ అనే వ్యక్తితోపాటు మరి కొంత మంది కలిసి దాడి చేశారు. బాధితుడు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. శనివారం నిత్యా నందరెడ్డి జంగంపల్లె నుంచి కమలాపురానికి బైక్‌పై వస్తుండగా క్రాస్ రోడ్డు సమీపంలోని యుగంధర్ వాటర్ సర్వీసింగ్ వద్దకు రాగానే దుండగులు అటకాయించి దాడి చేశారన్నారు. ఇనుపరాడ్లతో తనపై దాడి చేశారని, చేయి విరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తన బైక్‌ను సైతం రాడ్లతో కొట్టి ధ్వంసం చేశారని వాపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు నిత్యానందరెడ్డిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాయినాథశర్మ అనుచరులు నవీన్, కల్లూరు జనార్దన్‌రెడ్డి తోపాటు మరి కొంత మంది తనపై దాడి చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఎస్ఐ చిన్నపెద్దయ్యను వివరణ కోరగా నిత్యానందరెడ్డిపై దాడి జరిగింది వాస్తవమేనని, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నక్క దాడి.. వ్యక్తికి గాయాలు



చికిత్స పొందుతున్న బాలనారాయణ

కొండాపురం : మండల పరిధిలోని యన మలచింతల గ్రామంలో శుక్రవారం రాత్రి వ్యక్తిపై నక్క దాడి చేసిన ఘటన చోటు కుంది. స్థానికుల వివరాల మేరకు.. యన మలచింతలకు చెందిన బాలనారాయణ గ్రామ సమీపంలో బొగ్గుల బట్టి వద్ద నుంచి ఇంటికి వస్తుండగా శుక్రవారం రాత్రి నక్క దాడి చేసింది. దీంతో ఆయన కంటికి, చేతికి గాయాలు అయ్యాయి. బాధితుడిని అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.